

తెలంగాణ పొలిటికల్

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 255 శుక్రవారం16 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదు

మంత్రి శ్రీధర్ బాబు



సింగరేణిని ప్రైవేటీకరించబోమని శ్రీధర్‌బాబు స్పష్టీకరణ

ప్రైవేటీకరణపై విపక్షాల ఆరోపణల్లో నిజం లేదని వెల్లడి

గత బీఆర్ఎస్ పాలనపై మంత్రి తీవ్ర విమర్శలు

సీఎం రేవంత్ ఆదేశాల అమలు..

విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్



యాదాద్రి థర్మల్ ప్లాంట్ చీఫ్ ఇంజినీర్ బి.సురేశ్ సస్పెన్షన్

విధుల్లో నిర్లక్ష్యమే చర్యలకు కారణమని టీజీ జెన్‌కో ఉత్తర్వులు

విద్యుదుత్పత్తి పెంపు పనుల్లో పర్యవేక్షణ లోపాలున్నట్లు ఆరోపణ

విద్యుత్ కోతల పై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి

ఉన్నతాధికారులపైనా చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక

తెలంగాణలో విద్యుత్ కోతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే ప్రభుత్వం చర్యలకు దిగింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) స్టేజ్-1 చీఫ్ ఇంజినీర్ బి. సురేశ్‌ను సస్పెండ్ చేసింది. టీజీ జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎన్.హరీశ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుదుత్పత్తి పెంపునకు ప్రాధాన్య పనుల ప్రణాళిక, పర్యవేక్షణ, అమలులో ఆయన తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. - మిగతా2లో

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం..

కీలక ప్రకటన చేసిన పీయూష్ గోయల్

భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంలో తొలి దశ పూర్తి

ప్రస్తుతం ఒప్పందం లీగల్ డ్రాఫ్టింగ్ దశలో ఉందన్న కేంద్ర మంత్రి

చర్చలు కొలిక్కి వస్తున్నాయన్న విదేశాంగ మంత్రి జైశంకర్



సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను రక్షించేందుకు

మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని సీజేపీ ఆరోపణ

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) నేత అభిజిత్ దీప్కే సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను రక్షించేందుకు ప్రధాని మోదీ ప్రభుత్వ వనరులను వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష నేతలు, నిరసనకారులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని గురువారం ఆరోపించారు.



హోటల్ ఆదాయం రూ.5 కోట్ల నుంచి రూ.175 కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్న



మంత్రిగా ఎంఎన్సీలను బెదిరించి వ్యాపారం చేశారని ఆరోపణ

ఆరోపణలపై చర్చకు సిద్ధమని కేటీఆర్‌కు సవాల్

త్వరలో సిరిసిల్ల బాగోతం కూడా బయటపెడతానన్న బల్మూరి

విదేశీ బొగ్గు దిగుమతితో సింగరేణికి మరణశాసనం రాస్తున్న సీఎం రేవంత్: కేటీఆర్



విదేశీ బొగ్గు దిగుమతి పేరిట సింగరేణికి సీఎం రేవంత్ రెడ్డి మరణశాసనం రాస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిం చారు. విదేశీ బొగ్గు దిగుమతి ముసుగులో రూ.3 వేల కోట్ల భారీ స్కాంకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పన్నారని విమర్శించారు. ఈ విదేశీ బొగ్గు స్కాంను వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.

- మిగతా2లో

ఫిబ్రవరి నాటికి ఎల్‌నినో ప్రభావం తీవ్ర స్థాయికి: తెలంగాణ సీఎస్ సంజయ్ జాజు

ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు పెరిగాయని సీఎస్ వెల్లడి

పంటలకు రానున్న 15-20 రోజులు కీలకం

భూగర్భ జలమట్టాలు పడిపోవడంపై ఆందోళన

తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశం

సింగూరు, మంజీరా జలాశయాల నీటి వినియోగంపై ప్రత్యేక దృష్టి



24 లక్షల ఎకరాల అటవీ భూమి ఏమైంది



సీఎం రేవంత్ ఆదేశాల అమలు.. విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్

తెలంగాణలో విద్యుత్ కోతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే ప్రభుత్వం చర్యలకు దిగింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) స్టేజ్-1 చీఫ్ ఇంజినీర్ బి. సురేశ్‌ను సస్పెండ్ చేసింది. టీజీ జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుదుత్పత్తి పెంపునకు ప్రాధాన్య పనుల ప్రణాళిక, పర్యవేక్షణ, అమలులో ఆయన తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది. బుధవారం సాయంత్రం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్యుత్ కోతలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నైనీ, మహానది బొగ్గు బ్లాకుల నుంచి బొగ్గు సరఫరా ఉన్నప్పటికీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి ఎందుకు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, టీజీ జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్‌పైనా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. పంట చేతికొచ్చే వరకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రానున్న 20 రోజులు పంటలకు కీలకమని, విద్యుత్ కొరత కారణంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అన్నారు. వ్యవసాయ విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సరఫరా పెంచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్, తాగునీటి సరఫరా పరిస్థితులపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరా మెరుగుపర్చాలని పలుమార్లు ఆదేశించినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్లక్ష్యాన్ని సహించబోనని, ప్రజలకు తాను జవాబుదారీగా ఉన్నానని స్పష్టం చేశారు.

సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదు మంత్రి శ్రీధర్ బాబు

సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 12 ఏళ్ల తర్వాత కేటీఆర్‌కు సింగరేణి గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. సింగరేణిని బీఆర్ఎస్ పార్టీ ఏటీఎంలా వాడుకుందని ఆరోపించారు. సింగరేణి ప్రతిష్ఠ దెబ్బతినే విధంగా కేటీఆర్ వాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సింగరేణి టెండర్లు పారదర్శకంగా జరుగుతున్నాయని.. అందుకే కొన్ని శక్తులు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. సింగరేణికి బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల బకాయిలు పెట్టిందని తెలిపారు. సింగరేణి సంస్థను గత పదేళ్లు నడిపింది కేటీఆర్ కుటుంబ సభ్యులు కాదా అని నిలదీశారు. కేటీఆర్ డైవర్షన్ పాలిటిక్స్ మానుకో అంటూ హితవు పలికారు. బీఆర్ఎస్ విధానాల వల్లే సింగరేణిలో ఉత్పత్తి తగ్గిందని మంత్రి విమర్శించారు. సింగరేణి కార్మికులకు గత పదేళ్లలో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలని బీఆర్ఎస్ చూసిందన్నారు. తాడిచర్ల బ్లాక్‌ను ప్రైవేటు సంస్థకు ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తూ... ఎవరైనా చేస్తా అంటే ఊరుకోమని హెచ్చరించారు. సింగరేణి బోగ్గు నాణ్యతకు అనుగుణంగా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదన్నారు. జీ9 బొగ్గును సింగరేణి సరఫరా చేస్తుందని శ్రీధర్ బాబు అన్నారు. కేటీఆర్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవుపలికారు. యాదాద్రి థర్మల్ పవర్‌కు ప్రతి సంవత్సరం 14 మిలియన్ బొగ్గు అవసరమని.. దానికి అనుగుణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం బొగ్గు ఉత్పత్తి ఎందుకు పెంచలేదని నిలదీశారు. కొత్త గణులపై ఎందుకు దృష్టి సారించలేదన్నారు. ఇప్పుడు అదే సమస్యగా మారి యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు ఇబ్బందిగా మారిందని.. తమ ప్రభుత్వం వచ్చాక నైనీ కోల్ బ్లాక్ నుంచి యాదాద్రి ప్లాంట్‌కు బొగ్గు సరఫరా చేస్తున్నామన్నారు. బొగ్గు ఉత్పత్తి నుంచి సరఫరా వరకు సాంకేతిక పర్యావేక్షణ ఉందని తెలిపారు. బొగ్గు మాయం అనేది కేవలం రాజకీయ ఆరోపణే అని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన టెండర్ల విధానమే ఇప్పుడు అమలు చేస్తున్నామని చెప్పారు. అప్పుడు తప్పు కానిది ఇప్పుడు ఎలా అవుతుందని ప్రశ్నించారు. గత పదేళ్లు సింగరేణి కాంట్రాక్టులన్నీ బీఆర్ఎస్ నేతల అనుచరులకే కట్టబెట్టారని.. కళ్లున్నా చూడలేని కబోధిలా కేటీఆర్ మారారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులే లేరని కేసీఆర్ ప్రకటించారని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాంట్రాక్టు ఉద్యోగులకు దసరా బోనస్ ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

విదేశీ బొగ్గు దిగుమతితో సింగరేణికి మరణశాసనం రాస్తున్న సీఎం రేవంత్: కేటీఆర్

విదేశీ బొగ్గు దిగుమతి ముసుగులో రూ.3 వేల కోట్ల భారీ స్కాంకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పన్నారని విమర్శించారు. ఈ విదేశీ బొగ్గు స్కాంను వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖను కేటీఆర్ విడుదల చేశారు. భోత్రా లాజిస్టిక్స్ అనే అనుమానాస్పద కంపెనీతో ముందే సీఎం రేవంత్ చీకటి ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో కావాలనే కృత్రిమ బొగ్గు కొరత, కరెంట్ సంక్షోభం సృష్టించి అదను చూసి సదరు కంపెనీని రంగంలోకి ఆయన దింపారని మండిపడ్డారు. భోత్రా లాజిస్టిక్స్‌తో రాష్ట్ర ప్రభుత్వంతోపాటు సింగరేణి సంస్థ చేసుకున్న అన్ని రహస్య ఒప్పందాలను బయటపెట్టాలని సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు. ఏ ప్రాతిపదికన సదరు కంపెనీని ఎంపిక చేశారో సమాధానం చెప్పాలని తెలంగాణ సీఎంను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. మొత్తం కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ – బీజేపీ కలిసి చేస్తున్న ఈ కుట్రలను బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు సరఫరా చేసేందుకు సింగరేణిలో జీ9 బొగ్గు లేదని అబద్ధాలు చెప్పడంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థకు రూ.60 వేల కోట్ల బాకీ చెల్లించకుండా సంస్థను కుప్ప కూల్చే కుతంత్రం చేస్తున్నారని రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. దేశీయ సంస్థలను పక్కనపెట్టి కమీషన్ల కోసమే విదేశీ బొగ్గు కోసం వెంపర్లాడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కమీషన్ల ముసుగులో ప్రతి టన్నుపై రూ.1,500 చొప్పున ఏకంగా రూ.3,000 కోట్ల దోపిడీకి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రంగం సిద్ధం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. దీనిని అడ్డుకోవాల్సింది పోయి సహకరిస్తున్నారంటూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణిని బలహీనపరిచి.. విదేశీ బొగ్గు దిగుమతికి జరుగుతున్న కుట్రలను చూస్తూ ఊరుకోబోమని రేవంత్ సర్కార్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు.

ఫిబ్రవరి నాటికి ఎల్‌నినో ప్రభావం తీవ్ర స్థాయికి: తెలంగాణ సీఎస్ సంజయ్ జాజు

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం ప్రస్తుతం తీవ్రంగా ఉందని, 2027 ఫిబ్రవరి నాటికి అది గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలపై గణనీయమైన ప్రభావం పడిందని, ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగాయని చెప్పారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు జలాశయాన్ని గురువారం సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో తాగునీటి లభ్యత, సాగులో ఉన్న పంటల పరిస్థితిని అంచనా వేయడానికి క్షేత్రస్థాయి పర్యటన చేపట్టినట్లు వివరించారు. ప్రస్తుత పరిస్థితులపై గురువారం సాయంత్రం జరిగే మంత్రివర్గ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు వెల్లడించారు. రానున్న 15 నుంచి 20 రోజులు పంటలకు అత్యంత కీలకమని సీఎస్ పేర్కొన్నారు. పంటలను కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడంతో విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నీరు అందుబాటులో ఉండకపోవచ్చని తెలిపారు. అందువల్ల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాకు నోడల్ అధికారులను నియమిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో విద్యుత్, వ్యవసాయ శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వ్యవసాయ అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని సీఎస్ సూచించారు. హైదరాబాద్‌తో పాటు సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా రూపొందించిన ప్రణాళికలను సమర్థంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రాబోయే 15 రోజుల నీటి లభ్యతను అంచనా వేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాతావరణ మార్పులు పంటలపై చూపే ప్రభావాన్ని వ్యవసాయ, విద్యుత్, సాగునీటి శాఖలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతులు, స్థానిక ప్రజలను కలిసి వారి అవసరాలను తెలుసుకోవాలని, ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం.. కీలక ప్రకటన చేసిన పీయూష్ గోయల్

భారత్–అమెరికా మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పురోగతి లభించింది. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ట్రేడ్ డీల్‌లో మొదటి దశ ఖరారైందని, ప్రస్తుతం ఇది న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్టింగ్) దశలో ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను పంచుకున్నారు. “అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి తొలి విడత చర్చలు ఫలప్రదమయ్యాయి. ప్రస్తుతం దీనికి తుది మెరుగులు దిద్దుతున్నాం. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత, మన పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌కు స్పష్టమైన ప్రయోజనాలు చేకూరేలా ఈ ఒప్పందాన్ని అమలు చేస్తాం” అని పీయూష్ గోయల్ వివరించారు. ఇదే విషయంపై వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ స్పందిస్తూ, చర్చలు సానుకూల దిశలో సాగుతున్నాయని, వీలైనంత త్వరగా ఒప్పందం కొలిక్కి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అమెరికాలో టారిఫ్ విధానంపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఈ ప్రక్రియ వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం ఈ ఒప్పందం పై ఆశాభావం వ్యక్తం చేశారు. చర్చలు తుది దశకు (ల్యాండింగ్ పాయింట్) చేరుకుంటున్నాయని, ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌కు దక్కే అదనపు ప్రయోజనాలే కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యూఎస్‌టీఆర్) జేమీసన్ గ్రీర్ ఇటీవల మాట్లాడుతూ, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఇరు దేశాలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నప్పటికీ, ఇది వెంటనే కార్యరూపం దాల్చే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. ఇంకా పరిష్కారం కాని కొన్ని అంశాలపై ఇరు దేశాల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. టారిఫ్ సమస్యలు, ఇతర అడ్డంకులను తొలగించి, ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో 2025 ప్రారంభం నుంచి భారత్, అమెరికా మధ్య ఈ చర్చలు సాగుతున్నాయి. గతంలో అమెరికా విధించిన సుంకాలు, హెచ్1బీ వీసా ఫీజుల పెంపు, గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్‌పై ఆంక్షల వంటి పరిణామాలు ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపిన నేపథ్యంలో, తాజా పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

హోటల్ ఆదాయం రూ.5 కోట్ల నుంచి రూ.175 కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్న

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై శాసనమండలి ప్రభుత్వ విప్ వెంకట్ బల్మూర్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. గతంలో చెప్పినట్టుగానే కేటీఆర్ చీకటి బాగోతాలను వరుసగా బయటపెడుతూనే ఉంటానని, అందులో భాగంగానే ఆయన హోటల్ వ్యాపారానికి సంబంధించిన కొన్ని విషయాలను వెల్లడిస్తున్నట్లు తెలిపారు. రూ.5 కోట్ల షేర్ విలువ ఉన్న దెక్కన్ సరాయ్ హోటల్ ఆదాయం పదేళ్లలో రూ.175 కోట్లకు ఎలా పెరిగిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై తాను ఆరా తీయగా విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయని బల్మూర్ అన్నారు. కేటీఆర్ ఐటీ మంత్రిగా, షాడో ముఖ్యమంత్రిగా తన అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. బహుళజాతి సంస్థలను బెదిరించి, తమ కంపెనీలకు చెందిన ఫుడ్, ఈవెంట్స్, మీటింగ్స్ వంటివి తన హోటల్‌లోనే నిర్వహించేలా ఒప్పందాలు చేయించుకున్నారని విమర్శించారు. ఈ ఒప్పందాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, ఇది కేటీఆర్, ఆయన టీమ్ చేస్తున్న నయా దందా అని అభివర్ణించారు. ఆ హోటల్ రోజువారీ ఆదాయం సుమారు రూ.75 లక్షలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తాను చేసిన ఆరోపణలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని బల్మూర్ స్పష్టం చేశారు. కేటీఆర్‌కు దమ్ముంటే తన ఆరోపణలపై స్పందించాలని సవాల్ విసిరారు. అంతేకాకుండా, త్వరలోనే కేటీఆర్‌కు సంబంధించిన “సిరిసిల్ల చీకటి బాగోతం” కూడా బయటపెడతానని వెంకట్ బల్మూర్ హెచ్చరించారు.

24 లక్షల ఎకరాల అటవీ భూమి ఏమైంది

తెలంగాణలో దాదాపు 24 లక్షల ఎకరాల అటవీ భూమి లెక్కల్లో వ్యత్యాసం కనిపిస్తోందని, ఆ భూమి ఏమైందో ప్రభుత్వం స్పష్టం చేయాలని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, ప్రముఖ నాయకులే ఈ భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. నేడు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూముల అక్రమాలకు సంబంధించిన గణాంకాలను ఆయన వివరించారు. అధికారిక రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 66,33,313 ఎకరాల అటవీ భూమి ఉండాల్సి ఉండగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేవలం 42.53 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ భారీ వ్యత్యాసంపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం అసైన్డ్ భూముల విక్రయానికి సిద్ధమవుతోందని, ఇది పేద ప్రజలకు తీరని అన్యాయం చేయడమేనని ఆయన విమర్శించారు. గతంలోని ధరణి పోర్టల్ నుంచి నేటి భూభారతి వరకు కేవలం పేర్లు మాత్రమే మారాయని, అక్రమాలు మాత్రం యథాతథంగా కొనసాగుతున్నాయని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గతంలో న్యాయస్థానం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసిన సెక్షన్ 22ఏను, ప్రభుత్వం కొన్ని సవరణలతో నేటికీ కొనసాగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపించేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని ఆయన ప్రశ్నించారు. ఈ ఆరోపణలతో తెలంగాణలో భూ రికార్డులు, ప్రభుత్వ భూముల పరిరక్షణపై రాజకీయ చర్చ మరింత ఊపందుకుంది.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను రక్షించేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని సీజేపీ ఆరోపణ

ఢిల్లీలో నటుడు ప్రకాశ్ రాజ్, మరో నేత నేహా బోరాలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అభిజిత్ దీప్కే మాట్లాడారు. సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాను అరెస్ట్ చేసి తీహార్ జైలుకు పంపిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. “ఒక్క జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడటం కోసం ఢిల్లీ యువత వీధుల్లో పోరాడుతుంటే వారిని ఈడ్చుకెళుతున్నారు. సొంత పౌరుల మీదనే ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. సీఈసీని రక్షించడానికి ఇంత రాద్ధాంతం ఎందుకు?” అని దీప్కే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపణ

ఎన్నికల కమిషన్ తీరును, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను దీప్కే తీవ్రంగా తప్పుబట్టారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటముల మధ్య ఓట్ల తేడా కేవలం 2 శాతమేనని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ బీజేపీకి సహాయం చేస్తున్నారని ప్రజలు ఎందుకు అనుమానించకూడదని ప్రశ్నించారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓటర్ల పేర్లను తొలగించిందని దీప్కే సంచలన ఆరోపణ చేశారు. ఓటర్ల జాబితాలో చనిపోయినట్లు ప్రకటించబడిన కొందరు వ్యక్తులను తాను కలిశానని ఆయన తెలిపారు. మోదీ ప్రభుత్వం తన పూర్తి యంత్రాంగాన్ని ఉపయోగించి జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడుతోందని విమర్శించారు.

‘ఒకే దేశం, ఒకే పార్టీ’ అజెండా

ప్రభుత్వం ప్రతిపాదించిన ‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ అనేది కేవలం ఒక నినాదం మాత్రమేనని, దాని వెనుక ఉన్న అసలు అజెండా ‘ఒకే దేశం, ఒకే పార్టీ’ అని దీప్కే విమర్శించారు. దమ్ముంటే దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించాలని ఆయన ప్రధాని మోదీకి సవాల్ విసిరారు. అంతర్జాతీయ సమాజం ఏమనుకుంటుందోనని ప్రధాని భయపడుతున్నారా? అని ప్రశ్నించారు.

సీజేపీ నేతల అరెస్ట్

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జంతర్ మంతర్ వద్ద సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా, అజింక్యా షిండే నిరసన చేపట్టారు. పోలీస్ బారికేడ్లను దాటి నినాదాలు చేయడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ అధికారి విధులకు ఆటంకం కలిగించారనే అభియోగంపై కేసు నమోదు చేసి, దాస్, రంకాలను జ్యుడీషియల్ కస్టడీకి పంపి తీహార్ జైలుకు తరలించారు.

సంపాదకీయం

రైతన్నలకేనా, రైతక్కలకేవీ హక్కులు?



గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళల్లో దాదాపు 80శాతం మంది వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపైనే ఆధారపడి బతుకుతున్నారు. కానీ, వారి పేరు మీద భూమి లేకపోవడం వల్ల వారికి రైతులుగా గుర్తింపు లేదు, హక్కులు లేవు. పంటల ఉత్పత్తి నుంచి ఆహార పదార్థాల శుద్ధి, తయారీ, పంపిణీ వరకు మహిళల శ్రమ వారి కుటుంబాలకు, సమాజాలకు, మొత్తం ప్రపంచానికి ఆహారాన్ని అందిస్తోంది. అయినప్పటికీ వారికి పురుషులతో సమానమైన గుర్తింపు, అధికారం లేదు. ఫలితంగా, వారు తక్కువ ఆదాయాన్ని పొందుతూ, తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారు.మొదటి అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవాన్ని 1995 అక్టోబర్ 15న 'ఉమెన్స్ వరల్డ్ సమ్మిట్ ఫౌండేషన్' రూపకల్పన చేసి నిర్వహించింది. ఆ తర్వాత 2007 డిసెంబర్ 18న ఐక్యరాజ్యసమితి ఈ తేదీని గ్రామీణ మహిళా దినోత్సవంగా గుర్తించింది. మన దేశంలో మహిళా రైతుల హక్కుల వేదిక (మకాం) చేసిన కృషి ఫలితంగా 2017లో అక్టోబర్ 15వ తేదీని 'మహిళా రైతుల దినోత్సవం'గా ప్రకటించి, దీనిని దేశవ్యాప్తంగా జరుపుకోవాలని మన కేంద్ర వ్యవసాయ మంత్రి ఆదేశాలు ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కార్యకలాపాల్లో పాల్గొంటున్న మహిళలకు రైతులుగా గుర్తింపు లేదు. తాజా వ్యవసాయ జనాభా లెక్కల ప్రకారం జాతీయ స్థాయిలో మహిళలు మొత్తం సాగు విస్తీర్ణంలో 12శాతం భూమిని మాత్రమే కలిగి ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇది 20 నుంచి 22శాతం వరకు ఉండవచ్చునని క్షేత్రస్థాయి అధ్యయనాలు తెలియ జేస్తున్నాయి. తెలంగాణ స్టాటిస్టికల్ ఇయర్ బుక్ 2020 ప్రకారం రాష్ట్రంలో ఉన్న మొత్తం 57,81,888 మంది రైతులలో 40,46,969 మంది రైతులు (అంటే 71శాతం) 2.47 ఎకరాల (ఒక హెక్టారు) కంటే తక్కువ భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులే. వారిలో అత్యధికులు ఎస్సీ, ఎస్టీ, బీసీలు. రాష్ట్రంలో వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ కుటుంబాలలో 30శాతం మంది దగ్గర ఎటువంటి భూమి లేదు. ఎస్సీ సామాజిక వర్గం చేతిలో 9శాతం, ఎస్టీలు 13శాతం, బీసీలకు 47శాతం భూమి ఉంది. అంటే రాష్ట్ర జనాభాలో 15శాతం కంటే తక్కువగా ఉన్న ఓసీలకు 31శాతం భూమి ఉంది! ఓసీలలో అధిక శాతం వ్యవసాయం చేయరు. వారు వాణిజ్య, రాజకీయ రంగాలలో ప్రబలంగా ఉన్నారు. ఇలా వ్యవసాయం చేయని వారి దగ్గర వందల ఎకరాల భూమి పోగుపడి ఉండగా, అసలు సాగుదారులు, కౌలుదారులు, వ్యవసాయంపై ఆధార పడిన మహిళలు, వ్యవసాయ కూలీలకు భూమి చాలా తక్కువగా ఉంది. ఆ ఆదాయం వారి బతుకుదెరువుకు సరిపోక వేతన కూలీలుగా మారి, యాంత్రీకరణ, మోనో క్రాపింగ్ తదితర కారణాల వల్ల పని అందుబాటు తగ్గిపోవటం వల్ల నిత్యం ఉపాధి వెతుక్కోవలసిన దుస్థితిని ఎదుర్కొం టున్నారు.పంటలు సాగు చేయని భూమి యజమానులను మాత్రమే అధికారికంగా రైతులుగా గుర్తించటమూ, వ్యవసాయం కోసం శ్రమనంతా ధారపోస్తున్న వారిని మాత్రం రైతులుగా గుర్తించకపోవటమూ అన్యాయం. ఈ విధానం మారాలి. సాగుదారులు, మహిళా రైతులు, కౌలు రైతులు వ్యవస్థాగత రుణాలు అందక, అధిక వడ్డీలకు ప్రయివేటు అప్పులు తెచ్చి, పెట్టుబడి పెట్టి, పంట నష్టాలను భరించి సాగు చేస్తుంటే, ఈ కష్టమేమీ పడకుండా విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు, పంట నష్టపరిహారం మొదలైనవన్నీ రికార్డులలో భూమి ఉన్న రైతులు మాత్రమే పొందుతున్నారు. ఇదెక్కడి న్యాయం? వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తూ ప్రపంచ ఆహార ఉత్పత్తిలో దాదాపు 80శాతం దోహదం చేస్తున్న మహిళలకు రైతులుగా గుర్తింపు లేదు. ఆహార/ వస్తు ఉత్పత్తిలోనూ సామాజిక ఉత్పత్తిలోనూ ప్రధాన భాగస్వామిగా ఉన్న మహిళలకు భూమి వంటి సహజ వనరులపై అధికారం/హక్కులు లేవు. వ్యక్తిగత జీవితంలోనూ, కుటుంబంలోనూ వ్యవసాయంలోనూ నిర్ణయాధికారం లేదు.ఈ పరిస్థితిని సరిదిద్దటానికి ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరాన్ని 'అంతర్జాతీయ మహిళా రైతుల సంవ త్సరం'గా ప్రకటించింది. వ్యవసాయ రంగంలో మహిళలకు మద్దతుగా విధానాలలో సంస్కరణలను తేవడానికి, ఈ అంశంపై అందరిలో అవగా హనను పెంచడానికి ఇది ఒక కీలక అవకాశాన్ని కల్పిస్తుంది. మహిళా రైతుల హక్కుల వేదిక, ఎం.ఎస్.స్వామినాథన్ ఫౌండేషన్ కలిసి చేసిన నిరంతర కృషి ఫలితంగా 2026 జూలై మొదటి వారంలో 'మహారాష్ట్ర మహిళా రైతుల సాధికారత చట్టం 2026'ను మహారాష్ట్ర అసెంబ్లీ ఆమోదిం చింది. ఈ చట్టం ప్రాథమిక ఉద్దేశం మహిళా రైతులకు చట్టపరమైన గుర్తింపును కల్పించటం. ఈ గుర్తింపు వారికి వివిధ ప్రభుత్వ పథకాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. తెలం గాణ రాష్ట్రం కూడా ఈ దిశగా అడుగు వేస్తే వ్యవసాయంలో నిమగ్నమైన గ్రామీణ మహిళలకు సాధికారత కల్పించగలం.

స్వయం ఉపాధి కల్పనలో శిక్షణ

నడిగూడెం ,అక్టోబర్ 14(తెహెల్కా న్యూస్)

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బాలికలకు స్వయం ఉపాధి కల్పనలో శిక్షణ ఇస్తున్నారు. దసరా సెలవుల్లో వీరికి శిక్షణ ఇస్తూ కోర్సులపై అవగాహన కల్పిస్తున్నారు. ఎలక్ట్రానిక్, హార్డ్వేర్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్నారు. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయిలో పని అనుభవం కల్పించాలని లక్ష్యంతో దసరా సెలవుల్లో ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. సూర్యాపేట, మునగాల తదితర ప్రాంతాలలో పలు స్టోర్లలో శిక్షణ ఇస్తున్నారు. చదువుతోపాటు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగాలకు సిద్ధం చేయడమే శిక్షణ లక్ష్యమని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అన్నారు. చదువుతున్న కోర్సుల్లో పని అనుభవాన్ని పొందుతూ ఉపాధి అవకాశాలను పొందేందుకు సెలవుల్లో ప్రత్యేకంగా ఇంటర్ను షిప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వృత్తి నైపుణ్యాలను పెంపొందిం చేందుకు ఈ శిక్షణ ఉపయోగప డుతుం దన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, స్కాలర్షిప్స్ అందజేయనున్నట్లు ఒకేషనల్ ట్రైనర్ వాగ్దేవి తెలిపారు. విద్యార్థుల మంచి భవిష్యత్తుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ



కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయాలతో ఎండిన వరి పంటలు.. పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి



.-పొలాల్లోకి వెళ్లి పంట నష్టాన్ని పరిశీలించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

-పోరండ్లలో సబితా ఇంద్రారెడ్డిని అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు,గ్రామస్థులు

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 15ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

మహేశ్వరం మండలం కోళ్లపడకల్ పోరండ్ల గ్రామంలో విద్యుత్ సరఫరా అంతరాయాలతో ఎండి ోయిన వరి పంటలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పి.సబితా ఇంద్రారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆమెకు వివరిం చారు. సాగు కోసం పెట్టిన పెట్టుబడులు నష్టపోతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా ఎంతో అవసరమని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, విద్యుత్ సరఫరాను మెరుగుపరచి పంట నష్టంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు తగిన సహా యం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్య



క్రమంలో స్థానిక నాయకులు, రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

-పోరండ్లలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి గ్రామస్థుల నిరసన

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి గ్రామస్థుల నుంచి నిరసన ఎదురైంది.విద్యుత్ అంతరాయాలతో ఎండిపోతున్న వరి పంటలను పరిశీలించేందుకు గ్రామానికి వచ్చిన ఆమెను స్థానికులు అడ్డుకుని తమ సమస్యలను వివరించారు.ఎన్నికల సమయంలో పోరండ్ల నుంచి సిద్దాపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మిస్తా మని ఇచ్చిన హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి,గ్రామ సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుడుగు రాఘవేందర్, ఉపస ర్పంచ్ మాదిలాపురం పాండు తదితరులు పాల్గొన్నారు.

-రూ.250 కోట్ల నిధులు రద్దు

-రహదారుల అభివృద్ధికి ఆటంకం

-కాంగ్రెస్ ప్రభుత్వంపై సబిత విమర్శలు

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సుమారు



రూ.250 కోట్ల నిధులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడంతో రహదారుల పనులకు ఆటంకం ఏర్పడిందని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శిం చారు. నియోజకవర్గంలోని గ్రామీణ, ప్రధాన, అంతర్గత రహదారుల అభివృద్ధికి గతంలో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. హ్యామ్ విధానంలో జిల్లావ్యాప్తంగా పనులను ఒకే కాంట్రాక్టర్కు అప్పగించడం వల్ల నిర్మాణాల్లో జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు. పనులు పూర్తయ్యేందుకు ఐదారు సంవత్సరాలు పట్టవచ్చని అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రజలు, రైతులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. గతంలో మంజూరైన నిధులను తిరిగి కేటాయించి, పెండింగ్ రహదారుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మహేశ్వరం కోనేరు మెట్ల బావికి హద్దులు నిర్ణయించాలి

-తహసీల్దార్కు కాంగ్రెస్ నాయకుల వినతి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 15ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని పేరెడు నంబర్ 1,పేరెడు నంబర్ 2 కోనేరు మెట్ల బావులకు సర్వే నిర్వహించి,హద్దులు నిర్ణయించి,ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసీల్దార్ చిన్న అప్పలనాయుడుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్,మహేశ్వరం పట్ట ణ శాఖ అధ్యక్షుడు బంగారు గాళ్ల లాజర్, వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మహే శ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా,గ్రామ 10వ వార్డు ఇన్చార్జి కాకి మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పీఏసీ చెర్మెన్ అరేకపూడి గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 15



ఎమ్మెల్యే పీఏసీ చెర్మెన్ అరేకపూడి గాంధీ జన్మదిన సందర్భంగా వారిని వారి నివాసం లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువుతో సత్కరించి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వేములవాడ మున్నూరు కాపు సంఘం నిత్యాన దాన సత్రం ఉపాధ్యక్షులు చింతపంటి భూమయ్య, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులు పోతుల రాజేందర్, అల్లం మహేష్, రాకేష్, వెంకట్రావు, రాజు, వెంకటేష్, రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ తదితరు పాల్గొని జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన వేరోనిక

నడిగూడెం, అక్టోబర్ 14(తెహెల్కా న్యూస్)

నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు దంపతుల పెద్ద కుమార్తె యాతాకుల వేరోనిక ఇటీవల విడుదల చేసిన నీట్ ఫలితాల్లో ఎంబిబిఎస్ సీట్ సాధించి మండల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది, ఎంబిబిఎస్ (డాక్టర్)సీటు సాధించడం ప్రతి విద్యార్థికి ఒక కల అని తన కూతురు ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు, వేరునితో మాట్లాడుతూ తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో నేను ఈ సీటు సాధించానని అన్నారు, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు కూతురు ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల మండలంలో నాయకులు , అధికారులు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఏఐపిసి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మధుయాష్కిగౌడ్ కు అభినందనలు

-ఎల్.బి.నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్.

ఎల్.బీ.నగర్,అక్టోబర్ 15,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

న్యూఢిల్లీలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాజీ ఎంపీ, ఎల్.బి.నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మధుయాష్కి గౌడ్ ని పీసీసీ మాజీ కార్యదర్శి, ఎల్.బి.నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ కి అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలని, వృత్తి నిపుణులను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాల సాధనలో ఆయనకు ఈ నూతన బాధ్యతలు మరింత గుర్తింపు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో జిహెచ్ఎంసి మాజీ కోఆప్షన్ సభ్యురాలు మల్లారపు షాలిని, వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, మిద్దెల జితేందర్,కోట సుదర్శన్ రెడ్డి, దెంది శ్రీధర్ రెడ్డి, బాబూరి ఆనంద్, చంద్రశేఖర్



రెడ్డి,యం డి జానిమియా,తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి రూ.1.10 లక్షల సీఎంఆర్ఎఫ్ వైద్యసాయం అందజేత

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 15 :తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ. వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) ద్వారా మంజూరైన రూ.1,10,000 విలువైన ఎల్ఓసీని జీడిమెట్ల 132వ డివిజన్ (286), కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన జి. ఎల్లయ్య (53) కు చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచి, మెరుగైన వైద్యం పొందేందుకు సహకరించడం ప్రజాసేవలో భాగమని పేర్కొన్నారు.



ఎద ప్రజలకు వైద్యసాయం అందేలా చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధి రాములు, సమ్మయ్య నేత, కాలె నగేష్, ఆటో బలరాం, గణేష్, జయంచారి, శ్చంద్రశేఖర్ రెడ్డి, బాలమల్లేష్, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జనగామ బీజేపీ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ప్రారంభం

- రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్

(జనగామ అక్టోబర్ 15 తెహెల్కా న్యూస్‌ప్రతినిధి సాగర్)

జనగామ లోని స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2023 నవంబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు, యువకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగిం చుకోవాలని కోరారు. గతంలో ఎన్రోల్మెంట్ చేసుకున్న వారు సైతం ఈసారి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సమర్థుడైన నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు కోసం గొడిశాల శివరామకృష్ణ (99897



43738) ను సంప్రదించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెద్దోజు జగదీష్, డాక్టర్ శశిధర్, దూసరి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో అగ్రగామి ఆరికపూడి గాంధీ.. జన్మదిన వేడుకలు ఘనం

-నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి.. పేద ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు

-శాలువా, గజమాలతో ఘన సత్కారం.. శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంతరావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 15

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరికపూడి గాంధీ జన్మదిన వేడుకలను వివేకానంద నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభిమానులు, నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంతరావు ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయినేని చంద్రకాంతరావు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, పేద ప్రజలకు అండగా నిలుస్తున్న నాయకులు ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ అని కొనియాడారు. వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన ఆయన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీఎన్ న్యూస్ ఛానల్



మేధ్చల్ జిల్లా ఇన్‌చార్జి అల్లం మహేష్, అల్లం వెంకటరావు, పరమేష్ రెడ్డి, నరేష్‌తో పాటు వివేకానంద నగర్ డివిజన్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 15 : తెహెల్కా న్యూస్

తెలంగాణ ప్రజానాట్యమండలి మరియు భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జగద్గురు గుట్ట చివరి బస్ స్టాప్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసుఫ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హైమావతి , మాధవి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల, వెంకటాచారి అధ్యక్షులు ప్రవీణ్ భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆఫీస్ బేరర్లు జె.లక్ష్మి జిల్లా ఆఫీస్ బేరర్లు మహాలక్ష్మి, చంద్రమ్మ, నీలమ్మ, దీపిక లతోపాటు స్థానిక సిపిఐ మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శి రాములు హరినాథ్ రావు, వెంకటేష్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు



యువజన సమైక్య అధ్యక్ష కార్యదర్శులు కీర్తి, ప్రవీణ్ సదానంద, సిపిఐ మరియు మహిళా సమాఖ్య కార్యకర్తలు వివిధ బస్తీల నుండి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సుమారు మూడు గంటల పాటు బతుకమ్మలు వాడి తమ ఐక్యతను చాటి మన సంస్కృతిని సాంప్రదాయాన్ని కాపాడుకోవాలని కోరడం జరిగింది.

శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 15

శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఎస్ సి చైర్మన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చని సీట్లను అందజేసి ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా పురంధర్ రెడ్డి ఎమ్మెల్యే గాంధీ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తూ ప్రజలతో కలిసిమెలిసి ముందుకు వెళ్తున్న రాత్రి అనక పగలనక ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే కి ప్రత్యేక అభినందనలు తెలిపారు, కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి నర్సింగరావు, సూర్యనారాయణ, ఉత్తమ చౌదరి, వాసుదేవ్, కోఆపరేటివ్ చైర్మన్ రామారావు, లక్ష్మీనారాయణ, గ్రానైట్ సూర్యనారాయణ, నాని తదితరులు ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

దుర్గామాత నవరాత్రి ఉత్సవా కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారి దర్శనం చేసుకున్న

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 15

కూకట్ పల్లి నియోజకవర్గం కైతలాపూర్ డివిజన్ ఆంజనేయులు నగర్ కాలనీ వద్ద దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా నాయకులు రవి మాట్లాడుతూ, దుర్గామాత అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

దత్తాత్రేయ కాలనీలో దేవీ నవరాత్రుల సందర్భంగా పల్లకి ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్ నేత

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 15

శేర్లింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిదిలో దత్తాత్రేయ కాలనీలో టీం దేవీ నవరాత్రి ఆధ్వర్యంలో నిర్వహించి నటువంటి దేవి నవరాత్రుల సందర్భంగా వారి ఆహ్వాన మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత తదనంతరం పల్లకి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ ఆల్విన్ డివిజన్ పరిధిలోని దుర్గామాత మండపాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం పల్లకి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమంలో కాలనీలోని మహిళలు కాలనీ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం సనాతన ధర్మానికి ఇదొక మంచి పరిణామం అమ్మవారిని దర్శనానికి నన్ను ఆహ్వానించిన కాలనీ పెద్దలకు నా యొక్క ప్రత్యేకించి ధన్యవాదాలు తెలియజేస్తున్న ఈ కార్యక్రమములో కాలనీ అధ్యక్షులు నాగభూషణం యాదగిరి వీరేశం అరుణ్ వికాస్ రాజు రవి సాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.లి

బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 15 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో గల బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు లక్షల రూపాయలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనుల కోసం నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బోర్ వెల్ కోసం 5 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా స్థానిక మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతుకమ్మ కుంట పనులను చేపట్టారని అన్నారు. తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి ప్రతి సంవత్సరం బతుకమ్మ కుంటను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. డివిజన్ ఆడపడుచులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ బద్రు, ఏఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ రవీందర్, సోమయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తోక యాదగిరి, మహేందర్, ప్రకాష్, ప్రభాకర్, కుమారస్వామి, నవీన్, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




బంగారం ధరలు


manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,47,440	10gms
22 kt	₹	1,35,150	10gms
SILVER	₹	2,15,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు. ఎండీ ఇమ్రాన్

తెహెల్కా న్యూస్ భువనగిరి 15-10-2026

ఎన్.హెచ్.ఎం ఉద్యోగులన్యాయ మైన డిమాండ్లను ప్రభుత్వం వెం టనేపరిష్కరించాలనిఏఐటీయూ సీ రాష్ట్ర కార్యదర్శి ఎండీఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలె క్టరేట్ కార్యాలయం వద్ద ఎన్. హెచ్.ఎం అన్ని క్యాడర్ల ఉద్యోగు లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 3 రోజులుగా నిర్వ హిస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ సంఘీభావం తెలిపి మాట్లాడు తూ..ఎన్.హెచ్.ఎం ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,ఉద్యోగులం దరిని రెగ్యులరైజ్ చేయాలని, పెండింగ్ ఇంక్రిమెంట్లు,బోనస్, పీఆర్సీ బకాయిలను విడుదల చేయాలని,ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెల్లించాలని,ఉద్యోగ భద్రత,ఇన్సూరెన్స్,జుఎూ/జూ× సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వం వెం టనే స్పందించి ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్క రించాలని,ఉద్యోగుల హక్కుల సాధన పోరాటానికి ఏఐటీయూ సీ సంపూర్ణ మద్దతూ ఉంటుంద ని ఇమ్రాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సామల శోభన్ బాబు,ఉపాధ్యక్షులు పల్లె శ్రీనివాస్,ఎన్.హెచ్.ఎం జిల్లా అధ్యక్షు లు డాక్టర్ షాహిద్ అలీ,నాయకు లు నర్సింహా,ప్రశాంత్,పాండు, భార్గవి,జగన్,యాదయ్య,శంకర య్య తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో ప్రజలకు వివిధ సౌక ర్యాలు కల్పిస్తున్న మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

తెహెల్కా న్యూస్ భువనగిరి15-10-2026

దసరా పండుగ పురస్కరించుకు ని భువనగిరి మున్సిపాలిటీ పరి ధిలోని 23వ వార్డులో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికు లకు ఆ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత- జహంగీర్ దుస్తుల పం పిణీ కార్యక్రమంవార్డులోని ఇంది రానగర్ లోని అరుంధతి యూత్ కమ్యూనిటీ హాల్ వద్ద23వవార్డు కౌన్సిలర్ బర్రె పూజిత,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సంద ర్భంగా బర్రె పూజిత- జహంగీర్ మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రత కోసం రేయింబవళ్లు కష్టపడే పారి శుద్ధ్య, నీటీ సరఫరా కార్మికుల సేవలు అభినందనీయ మని,దసరా పండుగ వేళ వారిని గౌరవించుకోవడం తన బాధ్యత గా భావిస్తున్నానని అన్నారు. పండుగ రోజుల్లో కూడా సెలవు లేకుండా పట్టణాన్ని పరిశు భ్రంగా ఉంచుతున్న కార్మికులకు అండ గా ఉంటా మని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయిని అరుణ -పూర్ణచందర్, వార్డు ఇంచార్జ్ వినోద్,ఇంచార్జ్ జవాన్ బి శ్రీధర్,నీటి సరఫరా లైన్మెన్ టి.కృష్ణ,మున్సిపల్ కార్మి కులు,బండారు రవివర్ధన్, పోకల నాగరాజు, గోపే బాబు,గాయపా క వెంకటేష్, గోపే రాజు,బర్రెక్రాంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా



స్మార్ట్ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లతో పేదలకుభరోసా.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

తెహెల్కా న్యూస్ భువనగిరి15-10-2026

బీబీనగర్ పట్టణంలోని ఫేమస్ గార్డెన్స్లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులపంపిణీ,ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్ర మంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని,బీబీనగర్ పట్టణం,మం డలానికి చెందిన అర్హులైన లబ్ధి దారులకు స్మార్ట్ రేషన్ కార్డుల ను,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. అర్హులైన పేద కుటుం బాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అం దించడం ద్వారా ఆహార భద్రత కు భరోసా కల్పించడంతో పాటు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మరింత సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుం బానికి రేష న్ కార్డుల ద్వారా అందాల్సిన ప్రయోజ నాలు సక్రమంగా చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం దని పేర్కొన్నారు.అదేవిధంగా,సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకా న్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.అర్హులైన లబ్ధిదారుల కు ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ అందించడం ద్వారా వారి సొం తింటి కల సాకారమయ్యేందుకు మార్గం సుగమం అవుతు ందని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణం గా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను అమలు చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలు అందేలా పనోచే యడమే మా ప్రజాప్రభుత్వ లక్ష్య మని ఎమ్మెల్యే తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జూఖఎం చైర్మన్ పొట్లోల్ల శ్యామ్ గౌడ్,స్థానిక స ర్పంచ్ పంజాల శ్రీనివాస్,పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్,సురకంటి సత్తిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంజాల రామాంజనేయులు, గోలి పింగల్ రెడ్డి,గడ్డం బాల్ రెడ్డి,ఆగమయ్య గౌడ్,జూఖఎం వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు, జూఖఎం డైరెక్టర్లు ఇతర నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

నడిగూడెం, అక్టోబర్ 14(తెహెల్కా న్యూస్)

స్థానికంగా దసరా పర్వదినం సందర్భంగా ఆర్ స్క్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. గురువారం టోర్నమెంట్ ను కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఫౌండేషన్ వ్యవస్థాపకులు రేపాల రాకేష్, ఎస్సై తేజస్విని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే టోర్నమెంట్లో పాల్గొని ప్రతిభను చాటుకోవా లన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నందున వారిని ప్రోత్సహిం చేందుకు క్రీడలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు

బండారి లేఔట్ డివిజన్ రాజీవ్ గృహకల్ప వద్ద డా. ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 15 : తెహెల్కా న్యూస్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బండారి లేఔట్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప వద్ద భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి డా. ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలాం దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఆయన జీవితం ఆశయాలు యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షులు వాసు వరగాని, ప్రగతి నగర్ డివిజన్ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి), మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, కె. అమృతయ్య, కమిటీ నిర్వాహకులు మొయినుద్దీన్, రఫత్, రామచంద్ర నాయక్, సరిత లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్లా, నయాబ్, బాలరాజు, ప్రసాద్ గౌడ్, వెంకటేశ్వర్ గౌడ్, శ్యామ్ గౌడ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన స్మార్ట్ కార్డ్ రేషన్ కార్డు లు పంపిణీ చేసిన సర్పంచ్

-గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్.



తెహెల్కా న్యూస్ భువనగిరి15-10-2026

బోల్లేపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ కార్డ్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్,పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచా యతీ కార్యదర్శి సాజిదా బేగం, మాజీ జెడ్పిటిసి సందెల సుధాక ర్,గ్రామ మాజీ సర్పంచ్ గోదా శ్రీనివాస్ గౌడ్,వార్డు మెంబర్లు, క నకుంట్ల పాండు,మట్ట శ్రీనివాస్, సందెల మహేష్,గొర్ల బాలరాజు, వడిచర్ల కీర్తన,పీన్నవ్పురాల గం గాధర్,సరికొండ లింగమ్మ,గ్రామ పెద్దలు నానంచర్లబిక్షపతి, నాం పల్లి మల్లేష్,పన్నీరు యాదగిరి, గాదె జయేందర్,కంపాని భాస్క ర్,ఎండి ఫకీర్,బొల్లేపల్లి అశోక్ ఎర్రవల్ల యాదయ్య,రావులపల్లి నరసింహ,కొంతం సత్తిరెడ్డి గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బండసోమారం గ్రామ పంచాయ తీ కార్యాలయంలో స్మార్ట్ కార్డుల పంపిణీ.



తెహెల్కా న్యూస్ భువనగిరి 5-10-2026

ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం బండసోమా రం గ్రామ పంచాయతీ కార్యాల యంలో సర్పంచ్ జంగయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,జి.పి.ఓ గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు హాజరై కార్యక్రమా న్ని విజయవంతం చేశారు

నూతన స్మార్ట్ రేషన్ కార్డు కళ్యా ణలక్ష్మిషాద్ ముబారక్,ఇందిర మ్మ ఇళ్లు మంజూరు పట్టా సర్టిఫి కెట్లు పంపిణీ చేసిన భునగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

తెహెల్కా న్యూస్ వలిగొండఅక్టోబర్15



మండలం కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కళ్యాణ లక్ష్మి షాద్ ము బారక్ చెక్కులను స్థానిక ఎమ్మె ల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డ్ ఇంది రమ్మ ఇండ్లు అందే విధంగా నా యొక్క బాధ్యతగా భావించి ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి అన్ని పార్టీలకు అతీతంగా అందే విధంగా చూస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ గరిసె రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహ దేవ్,మచ్చగిరి గుట్ట చైర్మన్ తు మ్మల శ్రీనివాస్ మాజీ ఎంపీపీ నూతి రమేష్,రాజు పాశం సత్తి రెడ్డి,కాసుల వెంకన్న,ఎంపీడీవో జలంధర్ రెడ్డి,స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి నూతనంగా ఎన్నికై న సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు జడ్పిటిసిలు పార్టీ నాయకు లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు మొదలైన పారిశ్యుద్ధ్య పనులు. కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్

తెహెల్కా న్యూస్ భువనగిరి15-10-2026



దసరా ఉత్సవాలకు సంబంధిం చి బ్రహ్మంగారి గుడి వద్ద వేల సంఖ్యలో భక్తులు వస్తారని గత వారం చైర్ పర్సన్ కమిషనర్ కి కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ విన తిపత్రం ఇవ్వడం జరిగింది. దానికి స్పందించి ఈరోజు మున్సి పల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సిబ్బంది తో నల్లగొండ చౌరస్తా నుండి చిం త చెట్టు వరకురోడ్డుకు ఇరువైపు లా ఉన్న చెట్లు తొలగించి పారి శ్యుద్ధ్య పనులు చేయించడం జరిగింది. అలాగే స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి సిబ్బందితో వార్డులో పారిశ్యుద్ధ్య పనులు చేయించ డం జరిగింది. ఇందుకుగాను కౌన్సిలర్ మున్సి పల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ కమిషనరు మరియు శానిటేషన్ సిబ్బందికి ధన్యవాదములు తెల పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ జాఫ్ఫార్,జవాన్ శ్రీధర్ మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ తల్లి దేవాలయం లో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మె ల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి15-10-2026

పోచంపల్లి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద గల కట్ట మైసమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం అనంతరం నిర్వహించిననూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం లో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కట్ట మైసమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలంద రిపై ఉండాలని,ప్రజలంతా సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాల తో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చై ర్మన్ తడక వెంకటేశ్వర్లు,పోచం పల్లి,జూలూరు పీఏసీఎస్ చైర్మ న్లు పాక మల్లేష్ యాదవ్,కళ్లెం రాఘవా ండ్డి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు భారత లవ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నా యకులు సామ మధు,పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగూరి పాండు,ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, పలు గ్రామాల సర్పంచులు,కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు, ఆలయకమిటీ నిర్వా హకులు,భక్తులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

-జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్

(జనగామ అక్టోబర్15 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



జనగామ వరంగల్‌లో నిర్వహించిన వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో జనగామ మున్సి పల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీని వాస్ పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సీతక్క, రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి , పార్టీ ప్రజాప్రతి నిధులు, ముఖ్య నాయకులతో కలిసి సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఎన్నికకు సంబం ధించిన కార్యాచరణపై నాయకులు చర్చి ంచారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పట్టభద్రులు, యువత అభ్యున్నతి కోసం చేపడుతున్న చర్యలను ప్రజల్లోకి తీసుకె ళ్లడంపై సమీక్షించారు.ఎన్నికల ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి కృషి చేయాలని సమావేశంలో పిలుపుని చ్చారు.

పెండింగ్ లో ఉన్న యుజిడి సమస్యను పరిష్కరించాలి

- మల్కాజిగిరి ఈడి.పంకజ వారితో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమావేశం.

-ప్రధాన సమస్యలు ఉన్న కాలనీల నందు డ్రైనేజ్ పనులు పూర్తిచేయడం జరుగుతుందని హామీ.

ఎల్.బీ.నగర్,అక్టోబర్ 15,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.సివరేజ్ బోర్డ్ మల్కాజిగిరి ఈడి.పంకజ ని ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వివిధ కాలనీలలో పెండింగ్లో ఉన్న యుజిడి (అండర్గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు పరిపాలనా అనుమ తులు,నిధుల మంజూరు కోరుతూ వారిని కలవడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల యందు నూతన మరియు పెండింగ్ డ్రైనేజ్ పనులు మంజూరు చేయాలని కోరారు.దాన్లో భాగంగా బైరమల్ గూడా లోని గోకుల్ ఎంక్లేవ్,హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సిరిహిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్,శ్రీ గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,దత్తాత్రేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,కుంట్లూర్ రోడ్డు లోని బెల్లయాదవ్ నగర్ కాలనీ,బాగ్ హయత్ నగర్ లోని సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,శ్రీ వినాయక నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,హస్తినాపురం డివిజన్ పరిధిలోని డైమండ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,సుల్తాన్ వాల్వ వీకర్ సెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్,శ్రీ వెంకటేశ్వర కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,వెంకటేశ్వర కాలనీ పేస్ 2, హస్తినా పురం రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,ఖాద్రి కాలనీ,మ న్సురాబాద్ డివిజన్ పరిధిలోని సి.ఎస్. ఆర్. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ,సి.ఆర్. ఎన్క్లేవ్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,జడ్జెస్ కాలనీ ఫేస్. 1,శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,శ్రీపురం డెవలప్మెంట్ అసోసియేషన్, చైతన్యపురి డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, వనస్థలి పురం డివిజన్ పరిధిలోని శారద నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కొత్తపేట్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,సత్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, రాజీవ్ గాంధీ కాలనీ,నాగోల్ డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్,గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కాలనీ నందు డ్రైనేజీ పనులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం పంకజ మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ఇచ్చిన నివేదిక ప్రకారం కొన్ని పనులు ఇప్పటికే మంజూరు చేయడం జరిగిందని,అలాగే ప్రధాన సమస్యలు ఉన్న కాలనీల నందు డ్రైనేజ్ పనులు పూర్తిచేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.అలాగే పెండింగ్లో ఉన్న మిగతా పనులు కూడా సకాలంలో పూర్తి చేశామని వారు హామీ ఇచ్చారు.

భవానీ నగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 15 : తెహెల్కా న్యూస్



సూరారం సమీపంలోని భవానీ నగర్ కాలనీలో సుమారు 100--200 మీటర్ల మేర పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని కాలనీ వాసులు అధికారులను కోరారు.ఈ సమస్యపై కాలనీ వాసులు గతంలో 15-12-2025న కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించగా, డివిజన్ విభజన అనంతరం 08-10-2026న కొంపల్లి డిప్యూటీ కమిషనర్‌తో పాటు కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌కు మరోసారి వినతిపత్రం అందజేశారు. అయినప్పటికీ, రోడ్డు పనుల విషయంలో స్పష్టమైన చర్యలు లేకపోవడంతో కాలనీ వాసులు మరోసారి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.కాలనీ వాసులు క్రమం తప్పకుండా మున్సిపల్, ఆస్తి పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కనీస రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంట న్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో, డిప్యూటీ కమిషనర్ కొంపల్లి సానుకూలంగా స్పందించి, సమస్యకు సంబంధించిన ప్రతిపాదనలను ఇంజినీ రింగ్ విభాగానికి పంపించడం జరిగింది. క్షేత్రస్థాం ులో రోడ్డు పరిస్థితిని పరిశీలించి, అవసరమైన ఎస్టిమేట్ తయారు చేయాలని సంబంధిత అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కంది శ్రీరాములు, అంగడి మల్లేష్, దేవర రమేష్, పులి బలరాం, నల్ల జై శంకర్ గౌడ్ తదితరులు పాల్గొని, రోడ్డు సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిం చాలని కోరారు. తక్షణమే సైట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, ఎస్టిమేట్ తయారు చేసి, అవసరమైన అనుమతులు పొందిన అనంతరం టెండర్ ప్రక్రియను పూర్తి చేసి రోడ్డు పనులను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేలా అధికారులు స్పందించి, ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

గౌరీమాతకు పూజ లు నిర్వహించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

తెహెల్కా న్యూస్ భువనగిరి15-10-2026



గురువారం బతుకమ్మ పండుగ ను పురస్కరించుకుని కలెక్టరేట్ లో టీఎన్జీఓ జిల్లాశాఖ ఆధ్వర్యం లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వా ములయ్యారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,డిప్యూటీ కలె క్టర్ కృతిక,వివిధ జిల్లాల శాఖల అధికారులు,తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకు నే రీతిలో ముస్తాబు చేసిన బతు కమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుక మ్మలు కనువిందు చేస్తూ,పూల పండుగ ప్రాధాన్యతనుచాటాయి బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు,యువతు లు, మహి ళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొ న్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చే కూర్చారు. ఈ సందర్భంగా సమీ కృత జిల్లా కార్యాల యాల సము దాయంలో సందడి వాతావరణం నెలకొంది.కార్యాలయ పనివేళ లు ముగిసినప్పటికీ ఉద్యోగిను లు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవం లో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఉత్తమ అలంకరణతో కూడిన బతుకమ్మ లను ఎంపిక చేసి, బహుమతు లు అందజేశారు ఈ ఉత్సవాల్లో జెడ్పి సీఈవో శోభారాణి, జేఏసీ చైర్మన్ మంద డి ఉపేందేర్ రెడ్డి,డిప్యూటీ సీఈ వో శ్రీనివాస్,గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రమణారెడ్డి,కలెక్టరేట్ ఏవో అంజి రెడ్డి,టీజీవో జిల్లాఅధ్యక్షులు భగ త్,రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు,వివిధ శాఖల జిల్లా అధికారులు,అన్ని శాఖల సిబ్బం ది పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యో గులు, పాల్గొన్నారు.

బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 15



శేర్లింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, పిఏసి చైర్మన్, జనహృదయ నేత అరికెపూడి గాంధీ పుట్టినరోజు వేడుకలు వారి నివాసం వద్ద అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రముఖ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహి ంచారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పై ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ బాలింగ్ గౌతమ్ గౌడ్ నేతృత్వంలో అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ, గజమాలతో ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు. వేడుకల్లో భాగంగా మార్మోగిన డప్పు చప్పుళ్లు, భారీ పటాసుల (బాణసంచా) కాల్పుల మధ్య హంగామా మిన్నంటింది. జనసందోహం మధ్య, పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి అభిమానుల శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తూ, శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన ప్రియతమ నాయకుడు అరికెపూడి గాంధీ ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు, నియోజకవర్గ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొని ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

జూనియర్ సివిల్ జడ్జి గా సాయి పవన్

తెహెల్కా న్యూస్



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన డ్యాగల సారయ్య సత్యవతి కుమారుడైన డ్యాగల సాయి పవన్ జూనియర్ సివిల్ జడ్జి సాధించి తల్లి తండ్రులతో పాటు చదువు చెప్పిన గురువులకు పేరు తెచ్చి పెట్టారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత న్యాయ వ్యవస్థపై మక్కువతో సమాజంలోని చెడును చట్టపరంగా తుడిచి వేయడంతో పాటు సామాన్యునికి న్యాయం అందేలా, నేరాలను అదుపు చేయడం కోసం పచ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ఐ ఐ టి కరగ్ పూర్ లో ఎల్ ఎల్ బి హానర్స్ పూర్తి చేసిన సాయి పవన్ కొంత కాలం డిల్లీ హై కోర్టు, తీస్ హజారి జిల్లా కోర్టు, హనుమకొండ, వరంగల్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తూనే జూనియర్ సివిల్ జడ్జి సాధించాలని పట్టుదలతో మూడు సార్లు పరీక్షలు వ్రాసి జూనియర్ సివిల్ జడ్జి పదవి సాధించాడు. నాలుగు రోజుల క్రితం తెలంగాణ పోలీసు శాఖ విడుదల చేసిన ఎ.పి.పి ఫలితాల్లో కూడా పదవిని సాధించాడు. సాయి పవన్ తండ్రి విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడుతో పాటు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. సాయి పవన్ నియామకం పట్ల తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు ముద్దసాని సహోదర రెడ్డి, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్, ఉపాధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిల్ల రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర కమిటి సభ్యులు జన్ను పద్మ, ఎగ్గడి సుందర్ రామ్, సహచర న్యాయవాదులు నారాయణరావు, ఇ. సత్యనారాయణ రెడ్డి, ఎం. శ్రీనాథ్, చింత నిఖిల్, జన్ను ప్రభాకర్, సన్నీ కుమార్, రాహుల్, లోకేశ్వర్ తదితరులు అభినందనలు తెలిపారు

రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు- ఇంచార్జి కలెక్టర్ కిరణ్మయి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 15ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ కిరణ్మయి, ఐఏఎస్ ఆధ్వర్యంలో వివిధ శాఖల మహిళా అధికారులు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) మహిళా విభాగం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ వేడుకల్లో రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళా ఉద్యోగులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మలను కొలుస్తూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. దీంతో టీజీవో భవన్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమష్టి కృషితో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో మహిళల పాత్ర కీలకమని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ అస్తిత్వానికి, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని, మహిళలు ఐక్యంగా సంప్రదాయ పాటలతో వేడుకలు జరుపుకోవడం తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి నిదర్శన మని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీవో మహిళా విభాగం చైర్మన్ రేవతి, శాంతిశ్రీ, సైదమ్మ,



అనితతో పాటు పావని, జ్యోత్స్న, వినీత, కవిత, శాంతిరేఖ, రోజా, హెప్సిబా, ఉదయ, స్వాతి, శైలజ, ప్రవంతి, విజయశ్రీ తదితర మహిళా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్‌గా మధుయాష్కి గౌడ్-శుభాకాంక్షలు తెలిపిన దేప భాస్కర్ రెడ్డి



తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 15ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్‌గా ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మధుయాష్కి గౌడ్‌ను మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి మధుయాష్కి గౌడ్‌ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాటా ్లడుతూ మధుయాష్కి గౌడ్ నాయకత్వంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని, దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన నిపుణులను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి, డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు ధనరాజ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పందుల వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్క భూపాల్ రెడ్డి, సరికొండ మల్లేష్ తదితర నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువ న్యాయవాది ఐశ్వర్య మృతిపై న్యాయవాదుల ఆగ్రహం

-మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

-ఐశ్వర్యకు న్యాయం చేయాలని క్యాండిల్ ర్యాలీ

హైదరాబాద్: అక్టోబర్ 15తెహెల్కా న్యూస్:

మెడికవర్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే యువ న్యాయవాది ఐశ్వర్య మృతి చెందిందని ఆరోపిస్తూ న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్య ప్రజల పరిస్థితి ఇంకెలా ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అడ్వకేట్ ప్రొటెక్షన్ ఫోరం, ఏఎంఎస్ లా కాలేజీ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బీడీ కాలనీలోని ఏఎంఎస్ లా కాలేజీ నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పలువురు న్యాయవాదులు పాల్గొని ఐశ్వర్య మృతికి సంతాపం తెలిపారు. కొవ్వొత్తులు చేతబట్టి న్యాయం కోసం నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ.. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం, వారి ప్రాణాలను కాపాడటం వైద్యుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్కరి ప్రాణం పోయినా ఆ కుటుంబం జీవితాంతం తీరని వేదనను అనుభవించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐశ్వర్య మృతి ఆమె కుటుంబానికి మాత్రమే కాకుండా న్యాయవాదుల సమాజానికి కూడా తీరని లోటని అన్నారు.ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని, నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు



పునరావృతం కాకుండా ఆసుపత్రులలో వైద్య సేవల పర్యవేక్షణను మరింత పటిష్ఠం చేయాలని కోరారు. యువ న్యాయవాది ఐశ్వర్యకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని న్యాయ వాదులు స్పష్టం చేశారు.ఈ క్యాండిల్ ర్యాలీలో అడ్వకేట్లు తారక మహేశ్వరి ,పెండశీ మానస ,హరి చందన, షారోన్ ,శ్రీకాంత్ ,స్పర్శ, ప్రవంతి, న్యాయ విద్యార్థి సేన హర్షద్, ఎస్ఎఫ్ఐ నాగేందర్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు

సోర్స్ ఎట్సా

బుమ్రా స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు కానీ మా దగ్గర ప్రతిభ ఉంది: సంజూ శాంసన్



హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో వెస్టిండీస్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు 24 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ ఓటమి అనంతరం వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని, ఆయన లేని లోటు బౌలింగ్ విభాగంలో స్పష్టంగా కనిపిస్తోందని అంగీకరించాడు.ఆసియా క్రీడల తర్వాత వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రాకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై శాంసన్ మాట్లా డుతూ.. "జస్‌ప్రీత్ బుమ్రా ఒక తరం గర్వించదగ్గ బౌలర్. అలాంటి ఆటగాడు జట్టులో ఉండటం మన అదృష్టం. ఆయనకు ప్రత్యామ్నాయం ఉండదు. కానీ, మన జట్టులోకి మంచి ప్రతిభ ఉన్న యువ ఆటగాళ్లు వస్తున్నారు. అర్ష్‌దీప్ సింగ్ అద్భుతంగా రాణిస్తున్నాడు. అలాగే గత కొన్ని మ్యాచ్‌లలో ప్రిన్స్ యాదవ్ కూడా ఆకట్టుకుంటున్నాడు. వారికి మనం ఎంత ఎక్కువ అవకాశాలు ఇచ్చి ప్రోత్సహిస్తే, వారు అంతగా రాటుదేలుతారు" అని వివరించాడు. బ్యాటింగ్ చేస్తూ గాయపడిన అర్ష్‌దీప్ గురిం చి మాట్లాడుతూ.. "అతను భుజానికి ఐస్ పెట్టుకుంటున్నాడు. త్వరగా కోలుకుంటాడని ఆశిస్తున్నాను" అని తెలిపాడు. వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ అద్భుత ఫామ్‌ను శాంసన్ ప్రశంసించాడు. "హోప్ చాలా బాగా ఆడుతున్నాడు. అతని ఆటను మనం గౌరవించాలి. పెద్దగా రిస్క్ తీసుకో కుండా, మంచి క్రికెటింగ్ షాట్లతో బౌలర్లను గౌరవిస్తూ పరుగులు చేస్తున్నా డు. అతడి బ్యాటింగ్‌కు కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాలి.

గిల్‌తో భేటీ, సూర్యవంశీపై ప్రశంసలు.. భారత సంతతి ఎఫ్1 డ్రైవర్ అర్విండ్ లిండ్‌బ్లాడ్ ఆసక్తికర వ్యాఖ్యలు

ప్రపంచ ప్రఖ్యాత ఫార్ములా 1 రేసింగ్ ట్రాక్‌పై తన వేగంతో దూసుకుపోతున్న భారత సంతతి డ్రైవర్ అర్విద్ లిండ్‌బ్లాడ్, భారత క్రికెట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో తన సమావేశం గురించి, యువ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ ప్రతిభ గురించి ప్రశంసలు కురిపించాడు. క్రీడలు వేరైనా, క్రీడా కారుల మధ్య ఉండే స్ఫూర్తి ఒకటేనని చాటిచెప్పాడు .రేసింగ్ బుల్స్ జట్టు తరఫున ఫార్ములా 1లో పోటీ పడుతున్న 19 ఏళ్ల అర్విద్ లిండ్‌బ్లాడ్, ఎన్డీటీవీకి ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ విషయాలు పంచుకున్నాడు. ప్రస్తుత 2026 ఫార్ములా 1 సీజన్‌లో భాగంగా సిల్వర్‌స్టోన్‌లో శుభ్‌మన్ గిల్‌ను కలిశానని, అంతకుముందు ఈ ఏడాది ఆరంభంలో భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌కు హాజరైన ప్పుడు కూడా గిల్‌తో మాట్లాడానని తెలిపాడు. గిల్‌ను "చాలా మంచి వ్యక్తి"గా అభివర్ణించిన అర్విద్, తమ మధ్య తమ క్రీడల్లోని వ్యత్యాసాల గురించి క్లుప్తంగా చర్చ జరిగిందని అన్నాడు. "మా క్రీడల మధ్య ఉన్న తేడాల గురించి, అతను కొన్ని విషయాలను ఎలా నిర్వహిస్తాడో క్లుప్తంగా మాట్లాడుకున్నాం. వివిధ క్రీడలకు చెందిన అథ్లెట్లు ఒకరి నుంచి ఒకరు నేర్చుకోవడం క్రీడారంగంలో ఒక అద్భుతమైన విషయం. అయితే, మా మధ్య సంభాషణ చాలా లోతుగా ఏమీ జరగలేదు. అది చాలా తక్కువ సమయం జరిగింది" అని అర్విద్ వివరించాడు.ఇదే సమయంలో, భారత క్రికెట్ యువ సంచలనం యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై అర్విద్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఇంత చిన్న వయసులోనే అంతర్జా తీయ స్థాయిలో రాణించడం అసాధారణమని కొని యాడాడు. "అతని ప్రతిభ నన్ను చాలా ఆకట్టుకుంది. ఇంత చిన్న వయసులో ఒకరు ఇంత పెద్ద వేదికపై రాణించడం చూడటం చాలా అద్భుతంగా ఉంది" అని అన్నాడు. నేటి



తరం యువ క్రీడాకారులు చిన్న వయసులోనే ఎందుకు అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్నారన్న ప్రశ్నకు అర్విద్ ఆసక్తికరంగా సమాధానమిచ్చారు. "బహుశా అది వాళ్లు తినే రాజ్మా (ఓ రకమైన పప్పు ధాన్యం) వల్ల కావచ్చు!" అని సరదాగా చమత్కరించిన ఈ టీనేజ్ రేసర్, అసలు కారణాలను విశ్లేషించాడు. "సాంకేతికతలో వచ్చిన మార్పులు, మెరుగైన కోచింగ్, ఉన్నతస్థాయి శిక్షణ పద్ధతులు యువ క్రీడాకారులు వేగంగా నేర్చుకో వడానికి సహాయపడుతున్నాయి. వైభవ్ సాధించిన విజయం చాలా విశేషమైనది. అంత చిన్న వయసు లోనే పేరు సంపాదించడం అత్యంత ప్రశంసనీయం. అతనికి నా శుభాకాంక్షలు" అని అర్విద్ లిండ్‌బ్లాడ్ పేర్కొన్నాడు.

బంతితో, బ్యాట్‌తో మెరుపులు.. కోహ్లీనే తన ఇన్‌స్పిరేషన్ అంటున్న విక్కీ

రంజీ ట్రోఫీ సీజన్ తొలి మ్యాచ్‌లోనే మహారాష్ట్ర యువ స్పిన్నర్ విక్కీ ఓస్త్వాల్ అద్భుత ప్రదర్శనతో జట్టుకు ఘన విజయాన్ని అందించాడు. బంతితో ఐదు వికెట్లు, బ్యాట్‌తో కీలకమైన హాఫ్ సెంచరీ సాధించి ఆల్‌రౌండ్‌షోతో ఆకట్టుకున్నాడు. తన ఆత్మవిశ్వాసం పెరగడానికి విరాట్ కోహ్లీ నుంచి నేర్చుకున్న పాఠాలే కారణమని, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అనుభవం ఎంతో ఉపయోగపడిందని మ్యాచ్ అనంతరం ఓస్త్వాల్ తెలిపాడు. ఢిల్లీలోని పాలమ్‌లో సర్వీసెస్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఓస్త్వాల్ కీలక పాత్ర పోషించాడు. రెండో ఇన్నింగ్స్‌లో 26.1 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 50 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో సర్వీసెస్ జట్టు 120 పరుగులకే కుప్పకూలింది. అంతకుముందు, మహారాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 333 పరుగులు చేయగా, ఓస్త్వాల్ 50 పరుగులతో రాణించాడు. ఈ ప్రదర్శనతో మహారాష్ట్రకు 110 పరుగుల ఆధిక్యం లభించి, నాలుగో రోజే విజయం సాధించింది. ఈ సందర్భంగా విక్కీ ఓస్త్వాల్ మాట్లాడుతూ "జట్టు విజయంలో బ్యాట్, బంతితో రాణించడం సంతోషంగా ఉంది. నా ప్రదర్శన వెనుక విరాట్ కోహ్లీ స్ఫూర్తి ఉంది.



‘జైలర్ 2’ – మూవీ రివ్యూ!

రజనీకాంత్ కథానాయకుడిగా గతంలో వచ్చిన ‘జైలర్’ సంచలన విజయాన్ని సాధించింది. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన ఆ సినిమా, వసూళ్ల పరంగా కొత్త రికార్డులను క్రియేట్ చేసింది. అప్పటి నుంచి రజనీ అభిమానులు ఆ సినిమా సీక్వెల్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆ సినిమా సీక్వెల్ గా ‘జైలర్ 2’ రూపొందింది. ఈ రోజు (అక్టోబర్ 15వ తేదీ)న ఈ సినిమాను భారీస్థాయిలో విడుదల చేశారు. విగ్రహాల అక్రమ రవాణా చేసే వర్మన్ (వినాయకన్)తో చేతులు కలిపిన కారణంగా కన్నకొడుకునే ముత్తు వేల్ పాండియన్ (రజనీకాంత్) లేపేస్తాడు. అతని చావుకు కారణం తానేననే విషయాన్ని మాత్రం కుటుంబ సభ్యుల దగ్గర దాస్తాడు. ఆ తరువాత ‘వర్మన్’ ను కూడా అంతం చేస్తాడు. మూడు కంటైనర్లలో వర్మన్ తరలించవలసిన విగ్రహాలను ముత్తు దాచేస్తాడు. వాటి ఖరీదు 6 వేల కోట్లు కావడంతో, ప్రధాన సూత్రధారులు ఆలోచనలో పడతారు. ఆ మూడు కంటైనర్లను వెతికి పట్టుకోవడం కోసం, దిలీప్ (సూరజ్ వెంజరమూడు)ను రంగంలోకి దింపుతారు. వర్మన్ ను అంతం చేసినవాడు .. కంటైనర్లు కనబడకుండా చేసినవాడు ఎవరనేది తెలుసుకోవడం కోసం దిలీప్ తన అనుచరులను నియమిస్తాడు. వాళ్లంతా అందుకు సంబంధించిన వెతుకులాటలో నిమగ్నమవుతారు. అసలు విగ్రహాలు ఎక్కడికి తరలించబడుతున్నాయి? ఈ నెట్ వర్క్ ను ఎవరు ఎక్కడి నుంచి నడిపిస్తున్నారు? అనేది తెలుసుకోవడం ముత్తు ప్రయత్నిస్తూ ఉంటాడు. దిలీప్ ఈ విషయాన్ని డీల్ చేయలేకపోతున్నాడని భావించిన ‘బోధి కల్పాక్’ (ఎస్ జె సూర్య) నేరుగా రంగంలోకి దిగుతాడు. చక్రి కల్పాక్ (మిథున్ చక్రవర్తి) ఓ మాఫియా ముఠా నాయకుడు. ప్రస్తుతం అతను వీల్ ఛైర్ కి పరిమితమై ఉంటాడు. తన కొడుకు బోధి కల్పాక్ .. కూతురు ‘కాంతా’ (విద్యాబాలన్)తో అతను ఈ నెట్ వర్క్ ను నడిపిస్తుంటాడు. తమ బిజినెస్ కి ఎవరు అడ్డొచ్చినా లేపేయడం వాళ్లకి చాలా సాధారణమైన విషయం. అలాంటి బోధి కల్పాక్, 6 వేల కోట్ల ఖరీదు చేసే విగ్రహాలు తమకి దక్కకుండా చేస్తున్నది ముత్తు అని తెలుసుకుని బరిలోకి దిగుతాడు. తన గ్యాంగ్ తో కలిసి అతను ఏం చేస్తాడు? వాళ్లను ముత్తు ఎలా ఎదుర్కొంటాడు? అనేది మిగతా కథ. విగ్రహాల అక్రమ రవాణాకి సంబంధించిన మూలాలు తెలుసుకోవడం కోసం, 6 వేల కోట్ల ఖరీదు చేసే విగ్రహాలను ‘ముత్తు’ దాచేస్తాడు. అతని దగ్గర నుంచి ఆ కంటైనర్లను తీసుకెళ్లడం కోసం విలన్ గ్యాంగ్ రంగంలోకి దిగడమే ఈ కథలోని ప్రధానమైన అంశం. తన ఇంటికి పట్టిన చీడను మాత్రమే కాదు, సమాజానికి పట్టిన చీడను కూడా వదిలించడం కోసం ఒక మాజీ జైలర్ చేసిన పోరాటంగా ఈ కథ నడుస్తుంది. ‘ముత్తు’ ఒక సూపర్ మార్కెట్ లో సూపర్ వైజర్ గా సాధారణమైన జీవితాన్ని గడుపుతూ ఉండగా, చాలా సాదాసీదాగా ఈ కథను మొదలుపెట్టారు. కొడుకును తన చేతులతో చంపవలసి వచ్చిందే అనే బాధ ఒక వైపు, ఆ నిజాన్ని భార్యతో .. కోడలుతో చెప్పలేక మరో వైపున మానసిక సంఘర్షణను అనుభవించే ముత్తును ప్రధానంగా చేసుకుని ఈ కథ కదులుతుంది. కుదిరితే శారీరకంగా .. లేదంటే మానసికంగా ఆయనను బలహీనపరిచడానికి విలన్ గ్యాంగ్ చేసే ప్రయత్నాలతో ఈ కథ పుంజుకుంటుంది. వేల కోట్ల విలువైన విగ్రహాలు తమ స్థావరానికి చేరకుండా అడ్డుకున్నది ఎవరనేది తెలుకోవడానికి విలన్ గ్యాంగ్ .. ఆ విగ్రహాల అక్రమ రవాణా వెనకున్నది ఎవరనేది కనుక్కోవడానికి హీరో చేసే ప్రయత్నాలతో ఫస్టాఫ్ కొనసాగుతుంది. ఒకరి గురించి ఒకరు తెలుసుకుని తలపడటానికి సిద్ధమవడంతో సెకండాఫ్ పరిగెడుతుంది. మూర్తి అనే లోకల్ రౌడీ .. అతనికి డ్రైవర్ గా రజనీ .. వాళ్లిద్దరినీ గమనిస్తూ యోగిబాబు .. ఈ ముగ్గురి కాంబినేషన్ లోని సన్నివేశాలు ఫస్టాఫ్ ను ఆసక్తికరంగా నడిపించడమే కాదు, సరదాగా నవ్విస్తాయి. ఇక సెకండాఫ్ లోనే మిథున్ చక్రవర్తి .. విద్యాబాలన్ .. ఎస్ జె సూర్య పాత్రలు ఎంట్రీ ఇస్తాయి. అయితే ఈ మూడు పాత్రల విలనిజం, గతంలో వచ్చిన ‘జైలర్’లోని వినాయకన్ విలనిజం ముందు తేలిపోతాయి. తెరపై చాలా రొటీన్ గా కనిపిస్తాయి. సెకండాఫ్ లో గతంలో మాదిరిగానే మోహన్ లాల్ .. శివరాజ్ కుమార్ .. జాకీ ష్రాఫ్ కనిపిస్తారు. బోనస్ గా ఈ సారి హృతిక్ రోషన్ .. చివర్లో విజయ్ సేతుపతి కూడా మెరిశారు. మున్సిపల్ వాటర్ కి సంబంధించిన ఎపిసోడ్ .. ఇంటర్వెల్ బ్యాంగ్ కి సంబంధించిన యాక్షన్ ఎపిసోడ్ .. ప్రీ క్లైమాక్స్ లోని ఎమోషన్ .. లేడీస్ టీమ్ యాక్షన్ ఎపిసోడ్ ఆడియన్స్ కి బాగా కనెక్ట్ అవుతాయి. ఫస్టాఫ్ లో వచ్చే ‘పూర్ణ’ స్పెషల్ సాంగ్ .. కొరియోగ్రఫీ పరంగా ఎక్కువ మార్కులు కొట్టేస్తుంది. ఇక సెకండాఫ్ లోని ఐటమ్ సాంగ్ ఫరవాలేదు. నిర్మాణ విలువల పరంగా వంకబెట్టవలసిన పని లేదు. విజయ్ కార్తీక్ ఫొటోగ్రఫీ బాగుంది ..



‘రణబాలి’ నేడే గ్రాండ్ రిలీజ్.. విజయ్ దేవరకొండ కామెంట్స్ తో అభిమానుల్లో జోష్





రౌడీ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటించిన భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా ‘రణబాలి’ ప్రపంచవ్యాప్తంగా నేడు (అక్టోబర్ 16) ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇది కేవలం ఒక సినిమా విడుదల మాత్రమే కాదు, తన అభిమానులకు విజయ్ దేవరకొండ ఇచ్చిన ఓ మాట నిలబడుతుందా లేదా అని తేల్చే పరీక్ష కూడా. ‘రణబాలి’ ప్రీ-రిలీజ్ వేడుకలో విజయ్ మాట్లాడిన తీరు, ఆయన కనబరిచిన ఆత్మవిశ్వాసం అభిమానుల్లో కొత్త ఉత్సాహం తీసుకువచ్చింది. ఆ మాట నిలబెట్టుకునే సమయం వచ్చింది.. కొన్నేళ్ల క్రితం ‘నోటా’ చిత్రం బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశపరిచినప్పుడు విజయ్ దేవరకొండపై భారీ విమర్శలు వచ్చాయి. ఆ సమయంలో ఆయన అభిమానులను ఉద్దేశించి “ఐ విల్ బీ బ్యాక్” (నేను తిరిగి వస్తాను) అంటూ ఓ లేఖ రాశారు. ఇప్పుడు ‘రణబాలి’ చిత్రంతో ఆ మాటను నిలబెట్టుకునే సమయం వచ్చిందని విజయ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో స్పష్టం చేశారు. “నా అభిమానులకు ఓ మాట ఇచ్చాను. దానిని నిలబెట్టుకోవడానికి సరైన సినిమా కోసం ఎదురుచూశాను. ‘రణబాలి’తో ఆ మాట నిలబెట్టుకుంటాను. ఈ చిత్రం తెలుగు చిత్ర పరిశ్రమ గర్వపడేలా చేస్తుంది” అంటూ ఆయన ఎంతో నమ్మకంగా చెప్పారు. ఈ సినిమా విజయంపై తనకున్న నమ్మకానికి కారణం దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ అని విజయ్ తెలిపారు. రాహుల్ ప్రతిభపై తనకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. ఈ కామెంట్స్ నే పథ్యంలో అభిమానుల్లో ‘రణబాలి’పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 19వ శతాబ్దపు చారిత్రక గాథగా ‘రణబాలి’ ‘టాక్సీవాలా’, ‘శ్యామ్ సింగరాయ్’ వంటి విజయవంతమైన చిత్రాల దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ ఈ సినిమాను తెరకెక్కించారు. 19వ శతాబ్దంలో రాయలసీమ ప్రాంతంలో, ముఖ్యంగా 1876 నాటి మద్రాసు కరవు నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. బ్రిటిష్ పాలనలో పన్నుల భారంతో, ఆకలితో అల్లాడుతున్న ప్రజల తిరుగుబాటును ఇందులో కళ్లకు కట్టినట్టు చూపించబోతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, టి-సిరీస్ భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (‘ది మమ్మీ’ ఫేమ్) ప్రతినాయకుడిగా నటించడం విశేషం. దాదాపు 2 గంటల 58 నిమిషాల నిడివితో పాన్-ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ నేపథ్యంలో, ‘రణబాలి’ చిత్రంతో విజయ్ దేవరకొండ తన మాటను నిలబెట్టుకుని, బాక్సాఫీస్ వద్ద ఎలాంటి చారిత్రక విజయాన్ని నమోదు చేస్తాడోనని అభిమానులు, సినీ వర్గాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com